

3

ఎన్నికల అధికారులకు శిక్షణ

అంతర్రాష్ట్ర దొంగల ముఠాపై పీడీ యాక్ట్ 4


# ప్రజాజ్యోతి

నిజామాబాద్ కామారెడ్డి

శుక్రవారం । 26 । సెప్టెంబరు । 2025 । పేజీలు 6


## మహిళలకు పెద్ద పండుగ బతుకమ్మ

3





## సొంతింటి కల సాకారం

4

## 3 నెలల నుంచి ఫీల్డ్ అసిస్టెంట్లకు జీతాలేవి?

6



## పాడైన హైమాస్ట్ లైట్స్

భిక్కనూరు సెప్టెంబర్ 25(ప్రజాజ్యోతి)



భిక్కనూరు పట్టణంలోని శ్రీ స్వయంభు సిద్ధ రామేశ్వర ఆలయానికి వెళ్లే కమాన్ కూడలి వద్ద ఉన్నటువంటి సెంట్రల్ లైటింగ్ పనిచేయట్లేదని, ప్రసిద్ధ పుణ్యక్షేత్రం కావడంతో భక్తులు రద్దీ ఎప్పటికీ ఉంటుంది.కాబట్టి ప్రదోష సమయంలో జరిగే పూజ కోసం వెళ్లే భక్తులకు దారి ఎలా ఉందో తెలియక ఇబ్బందులు పడుతున్నారు ముఖ్యంగా శ్రీరామ్ నగర్ కాలనీవాసులు మెయిన్ రోడ్డు కమాన్ వద్ద నుంచి కాలనీలోకి వెళ్లాల్సి ఉంటుంది ,చీకటిగా ఉండటంతో కాలనీవాసులు ఇబ్బందులకు గురవుతున్నారు.రానున్న దసరా పండగ రోజు జరిగే జమ్మి పండుగ స్వామి వారి చెంత నుండి మొదలవడంతో, ఇంకా వారం రోజులు కూడా సమయం లేదు, అయినా కూడా ఎవరూ పట్టించుకోకపోవడంతో స్వామివారి వద్దకు వెళ్లే కొత్త భక్తులు దారి తెలియక ఇబ్బందులు పడి వెను తిరుగుతున్నారు.కాబట్టి అధికారులు తక్షణమే స్పందించి చర్యలు తీసుకుని మరమ్మత్తు చర్యలు చేపట్టాలని, స్థానికులు, కాలనీవాసులు, భక్తులు కోరుకుంటున్నారు.

## పాత్రికేయ వృత్తికి న్యాయం చేస్తున్నందుకే రాజేందర్ నాథ్ కు గుర్తింపు

**రాష్ట్ర బీజేపీ నేత మర్రి బాలకిషన్**



ఎల్లారెడ్డి, సెప్టెంబర్ 25 ( ప్రజా జ్యోతి)
పాత్రికేయ వృత్తికి న్యాయం చేస్తున్నందుకే సీనియర్ జర్నలిస్ట్ రాజేందర్ నాథ్ కు గుర్తింపు లభిస్తుందని సినియర్ బీజేపీ నేత టెలికామ్ బోర్డు మాజీ డైరెక్టర్ మర్రి బాలకిషన్ అన్నారు. జర్నలిస్టుల జాతీయ సంఘం అయిన నేషనల్ యూనియన్ ఆఫ్ జర్నలిస్ట్ (ఇండియా)ఉపాధ్యక్షులుగా, తెలంగాణ జర్నలిస్ట్ అసోసియేషన్(టీ జే ఏ)రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గా ఇటీవల ఎన్నికయ్యారు. జాతీయ స్థాయిలో పదవి సాధించినందుకు, రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మను కలిసి జర్నలిస్టుల సమస్యలపై చర్చించినందుకు రాజేందర్ నాథ్ ను ఎల్లారెడ్డి సెగ్మెంట్ బీజేపీ కార్యాలయంలో రాష్ట్ర, జిల్లా, మండల స్థాయి బీజేపీ నేతలు శాలువాతో సత్కరించారు. అనంతరం మండల బీజేపీ అధ్యక్షులు పెద్దేడ్ల నర్సింలు మాట్లాడుతూ... ఆంధ్రప్రదేశ్ ఉమ్మడి రాష్ట్రంగా వున్నా సమయంలో ఆనాడు నక్సలైట్లు పోలీస్ కానిస్టేబుల్, అటవీ శాఖ సిబ్బందిని కిడ్నాప్ చేస్తే, ఒక జర్నలిస్ట్ గా రాజేందర్ నాథ్ ప్రభుత్వానికి, నక్సలైట్లకు మధ్య - మధ్యవర్తిత్వం చేసిన ప్రెస్ టీంలో సభ్యునిగా వెళ్లి కిడ్నాప్ అయిన వారు క్షేమంగా రావడానికి కృషి చేసి, ఆనాడు ఉన్నాతధికారులనుండి ప్రశాంస పత్రాన్ని అందుకున్నారని గుర్తు చేసారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు అగల్ దివిటీ రాజేష్, .ప్రధాన కార్యదర్శి పద్మ శ్రీను, మాజీ మండల అధ్యక్షులు ఎస్ ఎన్.రెడ్డి, ఉపాధ్యక్షులు వంగపల్లి కాశీనాథ్, అల్లం పందరి, కోశాధికారి గజనన్ పాల్గొనారు.

## ప్రధానమంత్రి ఆవాస్ యోజన సర్వే

బీబీపేట్ మండల్ ప్రజా జ్యోతి సెప్టెంబర్ 25
బిబిపేట మండల కేంద్రంలో ప్రధాన మంత్రి ఆవాస్ యోజన పథకం లో భాగంగా ప్రభుత్వ ఆదేశాల ప్రకారం అర్హులైన వారిని ఎంపిక చేయవలసిందిగా ఆదేశించగా ఇట్టి సర్వేను నిర్వహించడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో మండల అభివృద్ధి అధికారి పూర్ణ చంద్రోదయ కుమార్, ఎంపీఓ అబ్బా గౌడ్, బీబీపేట గ్రామ సెక్రెటరీ రమేష్ కుమార్, ఫీల్డ్ అసిస్టెంట్ గాడ్ ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.



## కాత్యాయనీ దేవిగా దర్శనం

గాంధారి, సెప్టెంబర్ 24(ప్రజాజ్యోతి)
గాంధారి మండల కేంద్రంలో శరన్నవరాత్రి ఉత్సవాలు భక్తిశ్రద్ధల మధ్య ఘనంగా కొనసాగుతున్నాయి. గురువారం రోజున మాత శ్రీ కాత్యాయనీ దేవి అవతారంలో అలంకరించబడి భక్తులకు అమ్మవారు దర్శనమిచ్చారు.ఈ సందర్భంగా ఆలయ ప్రాంగణంలో ప్రత్యేక పూజలు, అర్చనలు నిర్వహించగా, భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చి అమ్మవారి కటాక్షం కోసం నైవేద్యాలు సమర్పించారు. ఈ కార్యక్రమానికి బీజేపీ రాష్ట్ర నాయకులు, మాజీ జెడ్పిటిసి హరలే తానాజీ రావు హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ %-% "ప్రతి రోజూ అమ్మవారు విభిన్న అవతారాలలో అలంకరించబడుతూ భక్తులకు దర్శనమివ్వడం ఆధ్యాత్మిక వాతావరణాన్ని మరింత చిగురింపజేస్తోంది. రాబోయే



రోజుల్లో మరిన్ని విశిష్ట అలంకరణలతో శరన్నవరాత్రి ఉత్సవాలు జరుగనున్నాయి" అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మండల నాయకులు, గ్రామ పెద్దలు, భక్తులు పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు.

## జనరల్ ఫిజిషియన్ సేవలు..

కామారెడ్డి రూరల్ సెప్టెంబర్ 25 ప్రజా జ్యోతి
కామారెడ్డి పట్టణ పరిధిలోని దేవునిపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గురువారం స్వస్థ నారి స శక్త పరివర్ కార్యక్రమంలో భాగంగా మహిళలకు జనరల్ ఫిజీషియన్ సేవలు అందించినట్లు మెడికల్ ఆఫీసర్ డాక్టర్ జోహార్ తెలిపారు జనరల్ ఆస్పత్రి వైద్యుడు డాక్టర్ శ్రీనివాస్ ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్న మహిళలకు వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు అస్తమా దగ్గు తదితర వ్యాధులతో బాధపడే వారికి కౌన్సిలింగ్ అందించారు

## వృత్తి విద్యపై "మోడల్ స్కూల్ విద్యార్థులకు" ఇంటర్న్ షిప్

సదాశివనగర్ సెప్టెంబర్ 25 (ప్రజాజ్యోతి)




దసరా సెలవుల్లో భాగంగా వృత్తి విద్యపై ఇంటర్ షిప్ కొరకు కామారెడ్డి పట్టణ కేంద్రంలోని హై - టెక్ కంప్యూటర్ ఇన్స్టిట్యూట్ ఆధ్వర్యంలో సదాశివనగర్ మోడల్ స్కూల్, జూనియర్ కళాశాల విద్యార్థులకు వృత్తి విద్యపై పది రోజులపాటు ఇంటెర్న్ షిప్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమాన్ని సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. వృత్తి విద్య నేర్చుకునే విద్యార్థులకు సాధారణ పాఠశాల రోజులతో పాటు సెలవు దినాలలో ప్రత్యేక శిక్షణ అందించడం ద్వారా వారిలో నైపుణ్యత మరింత పెంపొందే అవకాశం ఉందన్నారు. ఇందులో భాగంగా విద్యార్థులకు 10 రోజులపాటు వృత్యంతర శిక్షణ అందించి అనంతరం సర్టిఫికెట్లు ఇవ్వడం జరుగుతుందన్నారు. కావున విద్యార్థులు సెలవుల్లోని సమయాన్ని శిక్షణ కోసం కేటాయించి సద్వినియోగం చేసుకొని విద్యలో ఉన్నతంగా రాణించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ రాజారెడ్డి తో పాటు ఒకేషనల్ ట్రైనర్ శ్రీకాంత్, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## పల్లెల్లో బతుకమ్మ సంబరాలు

కామారెడ్డి రూరల్ సెప్టెంబర్ 25 ప్రజా జ్యోతి
కామారెడ్డి మండలంలోని ఇస్రోజీవాడి గ్రామంలో గురువారం ఉదయం నుండి కురుస్తున్న వర్షాన్ని సైతం లెక్కచేయకుండా మహిళలు దేవుడిని భక్తిశ్రద్ధలతో పూజించి శాంతించమని వేడుకుంటూ రంగురంగుల పూలతో పేర్చిన బతుకమ్మ చుట్టూ ప్రకృతిని ఆరాధిస్తూ పాడి పంటలు బాగుండాలని రైతులకు ఎటువంటి కష్టం రాకుండా చూడాలని పాటల రూపంలో పాడుతూ ఆటపాటలతో బతుకమ్మ పండుగ సంబరాలను ఘనంగా జరుపుకున్నారు






## మహిళల పాలిట ఆరోగ్య సంజీవిని పరివార్ అభియాన్

నాగిరెడ్డిపేట్,సెప్టెంబర్25(ప్రజాజ్యోతి):
స్వస్త్ నారి సాక్షాత్ పరివార్ అభియాన్ లో భాగంగా బుధవారం నాగిరెడ్డిపేట ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మహిళల ఆరోగ్య శిబిరం నిర్వహించినట్టు డాక్టర్ సృజన్ కుమార్ తెలిపారు. ఈ శిబిరంలో డాక్టర్.సురేఖ గైనకాలజిస్ట్ ప్రత్యేకంగా పాల్గొని గర్భవతులకు ఆరోగ్య సేవలు అందించి అవసరమైన చికిత్సలు చేసి మందులను అందజేసినట్టు ఆయన తెలిపారు. గర్భిణీ స్త్రీ లు ప్రసూతి పరీక్షలు చేయించుకోవడం వల్ల ప్రసవ సమయంలో, ప్రసవానంతరం ఎలాంటి దుష్పరిణామాలు లేకుండా తల్లి బిడ్డ సురక్షితంగా ఉంటారని, స్వస్త్ నారీ సశక్త్ పరివార్ అభియాన్ ప్రోగ్రాం మహిళల పాలిట ఆరోగ్య సంజీవిని లాంటిదని తెలియజేశారు.ఈ క్యాంపుకు వివిధ గ్రామాల నుండి పెద్ద ఎత్తున మహిళలలు హాజరై పలురకాల పరీక్షలు చేయించుకున్నారని డాక్టర్ సృజన్ కుమార్ తెలిపారు.ముఖ్యంగా ఎచ్ బి,బీపీ, షుగర్,పరీక్షలు చేసి మందులు అందజేసినట్టు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సూపర్ వైజర్లు సునంద,మణెమ్మ,సిబ్బంది పాల్గొన్నారు.



## ఘనంగా పండిట్ దీన్ దయాళ్ జయంతి

గాంధారి, సెప్టెంబర్ 25(ప్రజాజ్యోతి)
భారతీయ జనసంఘ్ వ్యవస్థాపకులు, ఏకాత్మ మానవవాద సిద్ధాంత రూపకర్త, భరతమాత ముద్దుబిడ్డ శ్రీ పండిట్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ్ జయంతి సందర్భంగా గాంధారి మండలంలో ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమాన్ని భారతీయ జనతా పార్టీ మండల శాఖ ఆధ్వర్యంలో మండల అధ్యక్షులు కొల్ల మధుసూదన్ రావు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ%8%"పండిట్ ఉపాధ్యాయ్ గారి ఆలోచనలు, తత్వం నేటి తరాలకు మార్గదర్శకాలు. ఆయన చూపిన ఏకాత్మ మానవవాదం భావజాలం సమాజ అభ్యున్నతికి దోహదం చేస్తుంది" అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో బాబురావు, శశాంక్ సత్యం, ప్రవీణ్‌తో పాటు పలువురు మండల నాయకులు పాల్గొని పండిట్ ఉపాధ్యాయ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.

## మద్యం విక్రయిస్తే లక్ష జరిమానా

నిజాంసాగర్ ప్రజా జ్యోతి సెప్టెంబర్ 25
మహమ్మద్ నగర్ మండలంలోని బూర్గుల గ్రామంలో గురువారం గ్రామ ప్రజలు రాజకీయాలకు అతీతంగా సమావేశమయ్యారు. గ్రామంలో బెల్ట్ షాపులు నిర్వహించినా, మద్యం విక్రయించిన వారికి రూ. లక్ష జరిమానా విధించాలని గ్రామస్థులు ఏకగ్రీవంగా తీర్మానించారు. మద్యం విక్రయాలను పట్టించిన వారికి బహుమతి అందజేస్తామని తెలిపారు. మద్యానికి బానిసై యువత పెడదారి పట్టి కుటుంబాలు చిన్నాభిన్నం అవుతున్నాయని అందుకే గ్రామస్తులంతా కలిసి నిషేధిస్తున్నట్లు గ్రామపెద్దలు తెలిపారు.

# మహిళలకు అతిపెద్ద పండుగ బతుకమ్మ

**కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్**



కామారెడ్డి ప్రతినిధి సెప్టెంబర్ 25. (ప్రజాజ్యోతి)
గురువారం కలెక్టరేట్లో మహిళా,శిశు సంక్షేమ శాఖ, ఎక్సైజ్ శాఖల ఆధ్వర్యంలో బతుకమ్మ పండుగ జరిగింది.
ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా కలెక్టర్ జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర, జిల్లా అదనపు ఎస్పీ చైతన్య రెడ్డిలతో కలిసి మహిళలతో బతుకమ్మ ఆడి వారిలో ఉత్సాహాన్ని నింపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ బతుకమ్మ పండుగ అంటేనే మహిళలకు ఒక ప్రత్యేక అనుభూతి అని అన్నారు. బతుకమ్మ పండుగ మహిళలకు అన్ని పండుగలలో పెద్ద పండుగ అని, బతుకమ్మ పండుగ ఆడడానికి మహిళలు ఎంతో ఉత్సాహాన్ని చూపి ఎంతో సంతోషంగా, ఆనందంగా జరుపుకుంటారని అన్నారు. జిల్లాలో బతుకమ్మ పండుగను అంగరంగ వైభవంగా నిర్వహించాలనే ప్రభుత్వ సూచనల మేరకు ప్రతిరోజు కలెక్టరేట్లో బతుకమ్మ ఉత్సవాల నిర్వహించడంతోపాటు జిల్లా వ్యాప్తంగా ప్రతిరోజు వివిధ ప్రభుత్వ కార్యాలయాలలో ప్రభుత్వ ఉద్యోగులు సంతోషంగా బతుకమ్మ పండుగను నిర్వహిస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి ప్రమీల, ఎక్సైజ్ సూపరింటిండెంట్ హనుమంతరావు హనుమంతరావు, ఎక్సైజ్ మరియు మహిళా శిశు సంక్షేమ శాఖ మహిళా ఉద్యోగులు, తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారులు, టీఎన్జీవో ప్రెసిడెంట్ వెంకట్ రెడ్డి, కలెక్టరేట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## దీన్ దయాల్ ఉపాధ్యాయ జయంతి



బాన్సువాడ టౌన్ ప్రజా జ్యోతి సెప్టెంబర్ 25.
గురువారం బాన్సువాడ బిజెపి కార్యాలయంలో పండిత్ దయాల్ ఉపాధ్యాయ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించడం జరిగింది ఈ సందర్భంగా బిజెపి పట్టణ అధ్యక్షులు కోణాల గంగారెడ్డి మాట్లాడుతూ..జనసంగ్ వ్యవస్థాపకులు భరతమాత ముద్దుబిడ్డ అంత్యోదయ సిద్ధాంతరూపకర్త దేశ ప్రతిష్ట వ్యవస్థకోసం జనసంగ్ పార్టీ స్థాపన ద్వారా దేశంలో పెను మార్పులు తీసుకొచ్చిన వ్యక్తి అంత్యోదయ సిద్ధాంతంతో దేశంలో చిట్ట చివరి పేదవాడి అభివృద్ధి జరిగిన రోజే ఈ దేశానికి నిజమైన స్వాతంత్రం మార్పు జరుగుతుందని జనసాంగ్ ద్వారా దేశానికి చాటిచెప్పి పెను మార్పులు తీసుకొచ్చినటువంటి సిద్ధాంత రూపకర్త పండిత దీన్ దయాల్ అని ఆయన అన్నారు. జనసంఘ స్థాపనతో ప్రజలలో చైతన్యం ఆనాటి కాంగ్రెస్ పార్టీ చేసినటువంటి దేశ విభజన దేశంలో జరిగినటువంటి పెను మార్పులను రాజకీయ చైతన్యంతో సిద్ధాంతం అయినటువంటి పార్టీగా జనసంగ్ ద్వారా రైతులలో చైతన్యం విద్యా ఆర్థిక చైతన్య వంటి వాటికోసం పోరాటం చేసినటువంటి మహానీయుడు దీన్ దయాల్ వారికి ఇవే మా ఘన నివాళులు.. ఈ కార్యక్రమంలో బిజెపి పట్టణ ప్రధాన కార్యదర్శి ఉమేష్ బిజెపి పట్టణ ఉపాధ్యక్షులు అనిల్ రామకృష్ణ బిజెపి పట్టణ కార్యదర్శి వెంకట్ బిజెపి నాయకులు తోట శంకర్ సాయి రెడ్డి భూమేష్ తదితరులు పాల్గొన్నారు.

## కుట్టు మిషన్ సర్టిఫికెట్ లు అందజేత

రామారెడ్డి సెప్టెంబర్ 25 (ప్రజా జ్యోతి)
విశ్వహిందూ పరిషత్ రామారెడ్డి ప్రఖండ సేవా విభాగ్ ఆద్వర్యంలో ఉచిత కుట్టు మిషన్ శిక్షణా కేంద్రం లో దాదాపుగా ఒక 30 మంది శిక్షకులు 3 నెలలు ఉచిత శిక్షణా పొంది. గురువారం సర్టిఫికెట్ తీసుకోవడం జరిగింది. ఈ సర్టిఫికెట్ లను క్షేత్ర సంఘటన మంత్రి గుమ్మల సత్యం జీ,ప్రాంత సేవా ప్రముఖ్ రాజేంధర్ రెడ్డి, జిల్లా కార్యదర్శి బొల్లి రాజు, సహ కార్యదర్శి ధరి, కోశాధ్యక్షులు అమ్ముల శ్రీనివాస్, సత్స%శీ%గ్ ప్రముఖ్ శ్రీనివాస్, జిల్లా భజ్రంగ్దల్ సహ సంయోజక్ కడెం సాయికుమార్, కల్యాణ్ మరియు పుష్పలత,శిల్పా, భవాని పాల్గొన్నారు.



## అంగన్వాడీ టీచర్ల ముందస్తు అరెస్ట్




నాగిరెడ్డిపేట్,సెప్టెంబర్25(ప్రజాజ్యోతి):
నాగిరెడ్డిపేట్ మండలంలోని అంగన్వాడీ టీచర్లను ముందస్తు అరెస్టు చేసి పోలీస్ స్టేషన్కు తరలించినట్టు ఎస్సై భార్గవ్ గౌడ్ తెలిపారు. అంగన్వాడీ టీచర్లు సస్య శ్రీ,నవనీత, యేసుమని,సురేఖ మాట్లాడుతూ అంగన్వాడీ టీచర్ల సమస్యలు పరిష్కారం కోసం సెక్రటేరియల్ ధర్నా చేయడానికి వెళ్తుండగా పోలీసులు అరెస్టు చేసి స్టేషన్ కి తరలించినట్లు తెలిపారు. అంగన్?వాడీ ఉద్యోగులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని,కాంగ్రెస్ ప్రభుత్వం మేనిఫెస్టోలో పెట్టిన విధంగా నెలకు రూ. 18 వేలు,వేతనం,పీఎఫ్ అమలు చేయాలి డిమాండ్ చేశారు. అంగన్వాడీ టీచర్లకు పనికి తగ్గ వేతనం ఇవ్వాలని ఎఫ్ఆర్ఎస్ రద్దు చేస్తూ ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్న నూతన విద్యా విధానంలో భాగంగా ప్రీ ప్రైమరీ అంగన్వాడీ సెంటర్ ను నియమించాలని పేర్కొన్నారు.

## ఎన్నికల అధికారులకు శిక్షణ

ఎల్లారెడ్డి, సెప్టెంబర్ -25(ప్రజా జ్యోతి)
ఎన్నికల సంఘం మార్గదర్శకాల మేరకు త్వరలో జరిగే స్థానిక జడ్పీటిసి, ఎంపిటిసి, సర్పంచ్ ల ఎన్నికలలో ప్రతి అధికారి స్పష్టమైన అవగాహనతో ఎన్నికలను సన్నద్ధం కావాలని ఎల్లారెడ్డి ఆర్డీఓ పార్థసింహారెడ్డి అన్నారు. గురువారం ఎల్లారెడ్డి మండలంలోని మీసాన్ పల్లి రైతు వేదికలో సెషన్ స్టేజీ -1, స్టేజీ -2 ఎల్లారెడ్డి, నాగిరెడ్డి పేట్, గాంధారి, లింగంపేట్ మండలాలకు చెందిన రిటర్నింగ్ ఆఫీసర్లకు శిక్షణ అవగాహన కల్పించారు. సూచించారు. శిక్షణా కార్యక్రమంలో ఆర్డీఓ మాట్లాడుతూ. ఎన్నికల నిర్వహణలో ఎన్నికల ముందు నుంచి కౌంటింగ్ వరకు ప్రతి ప్రక్రియ నిర్వాహకులకు పూర్తి స్థాయిలో తెలిసి ఉండాలన్నారు. పీఓ నుంచి ఆర్ఓ వరకు ఎన్నికల సమయంలో అప్రమత్తంగా ఉండి ఎప్పుడికప్పుడు ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు అలసత్వం లేకుండా పని చేయాలని సూచించారు. నామినేషన్ స్వీకరణ, అభ్యర్థుల పరిశీలన, పోలింగ్ కేంద్రాల ఏర్పాటులో జాగ్రత్తలు, పోలింగ్ సిబ్బంది కేటాయింపు, కౌంటింగ్ విధానం ఫలితాలు ఒకట వంటి అంశాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఆర్డిఓ పార్థసింహారెడ్డి, డిఎల్ పిఓ సురేందర్, ఎంపీడీవో ప్రకాష్, వివిధ మండలాల ఎంపీడీవోలు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మదన్ మోహన్ యూత్ ఫోర్స్ అధ్యక్షుడిగా సంతోష్ కుమార్



నాగిరెడ్డిపేట్,సెప్టెంబర్25(ప్రజాజ్యోతి):
నాగిరెడ్డిపేట్ మదన్ మోహన్ యూత్ ఫోర్స్ అధ్యక్షుడిగా సంతోష్ కుమార్ ఎన్నికయ్యారు. గురువారం ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు ఆదేశాల మేరకు మదన్ మోహన్ యూత్ ఫోర్స్ ఎల్లారెడ్డి అధ్యక్షులు సంతోష్ నాయక్ ఆధ్వర్యంలో నాగిరెడ్డి పేట్ ఎన్నిక నిర్వహించి. నాగిరెడ్డిపేట మండల మదన్ మోహన్ యూత్ ఫోర్స్ అధ్యక్షుడిగా సంతోష్ ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలోని బాధ్యతలు మదన్ మోహన్ యూత్ ఫోర్స్ కమిటీని అన్ని గ్రామలలో బలోపేతం చేయాలని ఎల్లారెడ్డి అధ్యక్షులు సంతోష్ నాయక్ అన్నారు. ఈ సందర్భంగా సంతోష్ కుమార్ మాట్లాడుతూ మదన్ మోహన్ యూత్ ఫోర్స్ కమిటీ లేని గ్రామాలలో నూతన యూత్ కమిటీ ఏర్పాటు చేస్తానని,ఎమ్మెల్యే మదన్ మోహన్ చేస్తున్న అబివృద్ధి,రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళతానని,నా పై నమ్మకం ఉంచి నాకు ఈ బాధ్యతను అప్పగించిన ఎమ్మెల్యే మదన్ మోహన్ రావుకి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎల్లారెడ్డి నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు సర్దార్ నాయక్, మండల ప్రధాన కార్యదర్శి కిష్టయ్య,మైనార్టీ మండల అధ్యక్షులు ఇమామ్ సాబ్,మండల మాజీ కోఆప్షన్ షాహిద్ పాషా,కాంగ్రెస్ పార్టీ నాయకులు మురళి గౌడ్,సురేందర్ గౌడ్,మధు,సంగయ్య,లింగం,సన్నీ,ఖలీమ్ సాయగౌడ్,తదితరులు పాల్గొన్నారు.




## ప్రత్యేక పూజలు

ఎల్లారెడ్డి, సెప్టెంబర్-25 (ప్రజా జ్యోతి):
పట్టణ కేంద్రంలోని పోచమ్మ ఆలయంలో చైతన్య యూత్ హిందూ యువ సేన సంయుక్త ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కాత్యాయని దేవి రూపంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా ప్రత్యేక నవదుర్గ హెూమం పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ముందుగా అమ్మవారిని వివిధ రకాల పుష్పాలతో అందంగా అలంకరించి, ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వేద పండితులు శ్రీకాంత్ సుధారాణి దంపతులచే పూర్ణాహుతి కార్యక్రమాన్ని జరిపించారు. హెూమం అనంతరం, భక్తులకు వేద పండితులు ఆశీర్వచనాలు అందించి, తీర్థప్రసాదాలను పంచారు. భవాని మాల ధారులకి ఇతర భక్తులకు ఉత్సవ కమిటీ సభ్యులు అన్నప్రసాద వితరణను ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో సభ్యులు ప్యాలాల రాములు, సంగమేశ్వర్, పప్పు వెంకట్, రమేష్, ప్రభాకర్, శివప్రసాద్, విద్యాసాగర్, నవీన్, అర్జున్ గౌడ్, సాయి, భాను, అర్జున్, ఫణి, కిరణ్, రాహుల్, సూర్య, కపిల్, తరుణ్, సాయిరాజ్, భాస్కర్, మధు, చందు, సంజయ్, ఈశ్వర్, వినీత్, నాగబాబు, సన్నీ, నిహాళ్, మాత స్వాములు భక్తులు పాల్గొన్నారు.

## కలెక్టర్ ను కలిసిన కామారెడ్డి ఆర్టీసీ డిఎం దినేష్

కామారెడ్డి ప్రతినిధి సెప్టెంబర్ 25. (ప్రజాజ్యోతి)



నూతనంగా కామారెడ్డి ఆర్టీసీ డిపో మేనేజర్ గా నియామకమైన దినేష్ గురువారం కలెక్టర్ చాంబర్లో జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ ను మర్యాద పూర్వకంగా కలిసి పూల బొకేను అందజేశారు. ఈ సందర్భంగా జిల్లాలో ఆర్టీసీ బస్సులు నిర్ణీత సమయానికి ప్రయాణికులను గమ్యానికి చేర్చేలా ప్రణాళిక బద్ధంగా బస్సులను నడిపించాలని, విద్యార్థులకు, మహిళలకు, ఇతర సాధారణ ప్రయాణికుల ప్రయాణానికి ఇబ్బంది కలగకుండా ప్రత్యేకంగా పర్యవేక్షించాలని జిల్లా కలెక్టర్ ఆర్టిసి నూతన డిఎం కు సూచించారు.

# అంతర్రాష్ట్ర దొంగల ముఠాపై పీడీ యాక్ట్

## ఎస్పి రాజేష్ చంద్ర




కామారెడ్డి ప్రతినిధి సెప్టెంబర్ 25. (ప్రజాజ్యోతి).
కామారెడ్డి, నిజామాబాద్ మరియు నిర్మల్ జిల్లాలలో రహదారులపై వాహనదారులను లక్ష్యంగా చేసుకొని మారణాయుధాలతో దాడులు చేసి దారి దోపిడీలు చేయడం, గ్రామాలలో తాళాలు వేసి ఉన్న ఇండ్లలో దొంగతనాలు చేసి, ఇంట్లో ఉన్న వారిపై కూడా దాడులు చేసిన అంతర్రాష్ట్ర పార్ధి దొంగల ముఠా సభ్యులు

1. కృష్ణ బాబు షిండే ఏ కృష్ణ కుమార్ షిండే (వయసు: 25, నివాసం: ఔరాద్, జిల్లా బీదర్, కర్ణాటక)
2. నమ్ దేవ్ ఏ రామ్‌కిషన్ భోస్లే ఏ రామ్‌దాస్ (వయసు: 28, నివాసం: మంగ్యాల్ తడా, జిల్లా నాందేడ్, మహారాష్ట్ర)
3. రాథోడ్ అజిత్ రమేశ్ ఏ అజయ్ (వయసు: 21, నివాసం: వసూర్, జిల్లా నాందేడ్, మహారాష్ట్ర)

వీరిపై గతంలో మహారాష్ట్ర రాష్ట్రంలోని ఉద్గిరి రూరల్ మరియు నీలంగా పోలీస్ స్టేషన్లలో హత్య మరియు హత్యాయత్నం కేసులు నమోదు చేయబడ్డాయి. ప్రస్తుతం ముగ్గురు నిందితులు నిజామాబాద్ సెంట్రల్ జైలులో నిర్భంధంలో ఉన్నారు
జిల్లా కలెక్టర్, కామారెడ్డి జారీ చేసిన పీడీ యాక్ట్ ఉత్తర్వులను సదాశివనగర్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ బి. సంతోష్ కుమార్, గాంధారి యస్ఐ ఆంజనేయులు మరియు హెడ్ కానిస్టేబుల్ వి.ఎల్. నర్సింలు గురువారం న నిజామాబాద్ సెంట్రల్ జైలు యందు ముగ్గురు నిందితులకు అందజేశారు. ఇట్టి వ్యక్తులు తమ నేరపూరిత చర్యల ద్వారా ప్రజలలో భయం, ఆందోళనలను కలిగిస్తూ, సమాజంలో శాంతి-భద్రతలకు విఘాతం కలిగిస్తున్నారు. తిరిగి సమాజంలో శాంతి, ప్రశాంతత మరియు సామాజిక సామరస్యాన్ని నెలకొల్పడానికి వీరిపై పీడీ యాక్ట్ ప్రయోగించడం జరిగింది. ఈ పీడీ యాక్ట్ ప్రకారం నిందితులు ఒక సంవత్సరం పాటు జైలులో నిర్భంధంలో ఉండే అవకాశం ఉంది.

# అంబరాన్ని అంటిన బతుకమ్మ సంబరాలు



బాన్సువాడ టౌన్ ప్రజా జ్యోతి సెప్టెంబర్ 25.
బాన్సువాడ పట్టణంలోని జూనియర్ కాలేజ్ గ్రౌండ్ లో బిఆర్ఎస్ ఆధ్వర్యంలో ఘనంగా బతుకమ్మ సంబరాలు జరుపుకున్నారు.రంగురంగుల పూలతో బతుకమ్మను పేర్చి పసుపుతో గౌరమ్మను చేసి పూజలు చేశారు.అనంతరం బతుకమ్మ చుట్టూ బతుకమ్మ ఆడి పాడారు. బాన్సువాడలో బతుకమ్మ సంబరాలు అంబరానంటాయి. టిఆర్ఎస్ ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకల్లో మాజీ మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి, సత్యవతి రాథోడ్, మాజీ డిప్యూటీ స్పీకర్ పద్మ దేవేందర్ రెడ్డి మాజీ ఎమ్మెల్యేలు హన్మంత్ షిండే, జాజల సురేందర్,బాజిరెడ్డి గోవర్ధన్,గంపగోవర్దన్,జిల్లా అధ్యక్షుడు ముజీభోద్దీన్, నాయకులు మాజీ మున్సిపల్ చైర్మన్ షేక్ జుబేర్,సీనియర్ నాయకులు నార్ల రత్నకుమార్, మాజీ రైతు బందు సమన్వయ సమితి దుద్దాలా అంజిరెడ్డి, మోచి గణేష్, ఎర్రవట్టి సాయిబాబా,యువ నాయకులుశివసూరి,కార్యకర్తలు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## సస్తినారి స్వశక్తి పరివార్ కార్యక్రమం

బీబీపేట మండల్ ప్రజా జ్యోతి సెప్టెంబర్ 25
బీబీపేట మండల కేంద్రంలో గల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో స్వస్తినారి స్వశక్తి పరివార్ కార్యక్రమంలో భాగంగా మహిళలకు బాలికలకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించడం జరిగింది. ఆరోగ్య పరీక్షల అనంతరం వారికి మందుల పంపిణీ చేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో వైద్యాధికారి డాక్టర్ శిరీష మరియు వైద్య సిబ్బంది మరియు ఆశా వర్కర్లు మహిళలు పాల్గొనడం జరిగింది.

## అడవి పందుల దాడుల్లో పంటలు ధ్వంసం

ఎల్లారెడ్డి, సెప్టెంబర్-25(ప్రజా జ్యోతి)
రైతులు ఆరుగాలం కష్టపడి సాగు చేస్తున్న పంటలను చేతికొచ్చే సమయానికి అడవి పందులు గుంపులు గుంపులుగా తిరుగుతూ పంటలను ధ్వంసం చేస్తూ తినేస్తుండడంతో రైతులు నష్టం భరించలేక వ్యవసాయం అంటేనే భయపడే పరిస్థితి నెలకొందని పలువురు రైతులు వాపోతున్నారు. ఎల్లారెడ్డి మండలం హాజీపూర్ తండాకు చెందిన సభావత్ మున్య, సభావట్ మహిపాల్ వ్యవసాయ భూమిలో వరి పంట వేశాడు. అడవి పందులు వరి పంటను ధ్వంసం చేయడంతో ఆ రైతు ఎవరికి చెప్పుకోవాలో తెలియని దీనస్థితిలో ఉన్నానని వాపోయాడు. అడవి పందులు చేతికొచ్చే వరి పంటలను ధ్వంసం చేస్తుండడంతో ఎప్పుడు తమ పంటలను నాశనం చేస్తాయో అని రైతులు ఆందోళన చెందుతున్నారు. పలువురు రైతులు మాట్లాడుతూ.. పంటలకు రక్షణగా చీరలు, పరికరాలతో పంట చుట్టూ జీవా వైరు అమర్చినా అడవి పందుల బెడద వల్ల తమ పంటలకు రక్షణ లేకుండా పోయిందని వాపోయారు. ఇకనైనా అధికారులు స్పందించి అడవి పందుల బారి నుండి తమ పంటలకు రక్షణ కల్పించాలని పలువురు రైతులు కోరుతున్నారు. అధికారులు స్పందించి అడవి పందుల వల్ల నష్టపోయిన వరి పంటకు ప్రభుత్వం నుంచి నష్టపరిహారం ఇప్పించాలని రైతు కోరుతున్నారు.

## ధరణి ఆపరేటర్లకు జీతాలు పెంపు

### ప్రభుత్వం ఉత్తర్వులు

మద్నూర్ సెప్టెంబర్ 25 ప్రజా జ్యోతి
భూభారతి ఎఫ్ టి ఎస్ లకు ప్రజా ప్రభుత్వం దసరా పండుగ కానుక. 708 మంది ఎఫ్టిఎస్ల ను టిజి టిఎస్ కాంట్రాక్టు ఉద్యోగులుగా గుర్తిస్తూ, జీతాలు పెంచుతూ ఆదేశాలు జారీ.టెరాసిస్ అనే ప్రైవేట్ సంస్థ తరపున ధరణి ఆపరేటర్లుగా ఉన్న మమ్మల్ని, తెలంగాణ భూభారతి ఎఫ్ టి ఎస్లుగా టిజి టిఎస్ కాంట్రాక్టు ఉద్యోగులుగా సముచిత గౌరవాన్ని కల్పిస్తూ, రూ. 12,000 ఉన్న నెల జీతాన్ని రూ.28,148 లకు పెంచుతూ ప్రజా ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడం ఎఫ్ టి ఎస్ ల జీవితాలలో రాష్ట్రంలో ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ, మాపై దయతో ఇంతటి నిర్ణయం తీసుకున్న, మన ముఖ్యమంత్రివర్యులు రేవంత్ రెడ్డి రాష్ట్ర ఉపముఖ్యమంత్రి వర్యులు భట్టి విక్రమార్క , ఐటీ శాఖ మంత్రివర్యులు . దుద్దిల్ల శ్రీధర్ బాబు, రెవెన్యూ శాఖ మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఎఫ్ టి ఎస్లు %౧% మా కుటుంబాలు సర్వదా రుణపడి ఉంటాము.
మా ఎఫ్ టి ఎస్ ల చిరకాల కోరిక నెరవేర్చిన ప్రజాప్రభుత్వానికి, సీసీ ఎల్ ఏ అధికారులు . లోకేష్ కుమార్ ఐఏఎస్ , మకరందం ఐఏఎస్ మరియు తెలంగాణ ఉద్యోగుల జేఏసీ చైర్మన్ శ్రీ. లచ్చి రెడ్డి మరియు తెలంగాణ భూభారతి ఫీల్డ్ టెక్నికల్ స్టాఫ్ ఎఫ్ టి ఎస్ అసోసియేషన్ అధ్యక్షులు డా. కొనగాల మహేష్ ధన్యవాదాలు తెలియజేస్తున్నాం.

# సీతాయిపేట్ లో సొంతింటి కల సాకారం

### రూరల్ ఎమ్మెల్యే, కలెక్టర్

### అట్టహాసంగా ఇందిరమ్మ గృహ ప్రవేశాలు



నిజామాబాద్ రూరల్: సెప్టెంబర్, 25 (ప్రజా జ్యోతి)
ధర్పల్లి మండలం సీతాయిపేట్ గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల గృహ ప్రవేశాల కార్యక్రమం గురువారం అట్టహాసంగా జరిగింది. రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ ఆర్.భూపతి రెడ్డి, కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి ముఖ్య అతిథులుగా విచ్చేసి ఇందిరమ్మ ఇళ్లకు ప్రారంభోత్సవాలు చేశారు. వేద బ్రాహ్మణులచే శాస్త్రోక్తంగా పూజలు జరిపించి, ఇందిరమ్మ ఇళ్ల లబ్దిదారులైన మానస, స్వరూప, నిశాంత్, సాయిరాం, గంగాధర్ లను వారి కుటుంబ సభ్యులతో కలిసి గృహ ప్రవేశాలు చేయించారు. రూరల్ నియోజకవర్గంలో మొట్టమొదటి ఇందిరమ్మ గృహ ప్రవేశాలు కావడంతో ఎమ్మెల్యే భూపతి రెడ్డి లబ్దిదారులకు తన తరపున స్వయంగా నూతన వస్త్రాలను బహూకరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే, కలెక్టర్ లు లబ్ధిదారులకు నూతన గృహ ప్రవేశ శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకున్న పథకం ఇందిరమ్మ ఇల్లు, నియోజకవర్గంలో మొట్టమొదటిసారిగా గృహప్రవేశాలు జరగడం నాకు చాలా ఆనందంగా ఉందన్నారు. అనంతరం లబ్ధిదారులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం అందించిన తోడ్పాటుతో సొంతింటి కల సాకారం చేసుకోగలిగామని లబ్దిదారులు హర్షాతిరేకాలు వ్యక్తం చేశారు. కాగా, లబ్దిదారులకు పూర్తి స్థాయిలో బిల్లులు అందాయా? ఇంటి నిర్మాణం విషయంలో అధికారులు తోడ్పాటును అందించారా? అని కలెక్టర్ లబ్దిదారులను ఆరా తీశారు. ఇందిరమ్మ ఇళ్లకు విద్యుత్, తాగునీరు వంటి అన్ని మౌలిక వసతులు కల్పించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. వీరిని స్ఫూర్తిగా తీసుకుని మిగతా లబ్దిదారులు కూడా త్వరగా ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో డిసిసి ప్రధాన కార్యదర్శి వెల్మ భాస్కర్ రెడ్డి, ధర్పల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చిన్న బాలరాజ్, సిరికొండ మండల అధ్యక్షుడు బాకారం రవి, పిసిసి డెలిగేట్ శేఖర్ గౌడ్, మార్కెటింగ్ కమిటీ డైరెక్టర్ ముఖ్యం నాయక్, జిల్లా స్పోక్ పర్సన్ చెలిమెల్ల నర్సయ్య, జిల్లా యువ నాయకుడు ఉమ్మాజీ నరేష్, గాదరి మనోహర్ రెడ్డి ధర్పల్లి, హొన్నాజిపేట్ సొసైటీల చైర్మన్లు చెలిమెల మల్లికార్జున్, జనార్దన్ రెడ్డి, సుభాష్ రెడ్డి, మిట్టపల్లి గంగారెడ్డి, సితాయి పేట్ మాజీ సర్పంచ్ లొక్కిడి విజయ రాములు, చెలిమెల శ్రీనివాస్, అబ్దుల్ హమీద్, బేల్దారి కృష్ణ, వాడి గంగారెడ్డి, సిరికొండ సొసైటీ వైస్ చైర్మన్ సాయి రి నర్సయ్య, దెగం సాయన్న, బాకారం సంతోష్, లబ్ధిదారులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



## బెల్ట్ షాపు ఇష్ట రాజ్యం

కమ్మర్ పల్లి సెప్టెంబర్ 25,ప్రజా జ్యోతి.
కమ్మర్ పల్లి మండలము లో ని పలు గ్రామంలో ఇండ్ల మధ్యలో అక్రమంగా నడుస్తున్న బెల్ట్ షాప్‌లు స్థానిక ప్రజలకు తల నొప్పిగా మారింది. ప్రభుత్వం పదే పదే బెల్ట్ షాప్‌లను అరికట్టాలని స్పష్టమైన ఆదేశాలు జారీ చేసినప్పటికీ, పరిస్థితి విరుద్ధంగా కనిపిస్తోంది. అధికారులు, పట్టించుకోకపోవడంతో గ్రామంలో అక్రమ మద్యం విక్రయం జోరుగా కొనసాగుతోంది. అధిక రెట్లకు విక్రయలు చేస్తనట్లు తెలుస్తోందిగ్రామాలలో కొనసాగుతున్న ఈ అక్రమ బెల్ట్ షాప్‌పై అధికారులు వెంటనే స్పందించి చర్యలు తీసుకోవాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.

## సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ



నిజామాబాదు రూరల్: సెప్టెంబర్, 25 (ప్రజా జ్యోతి)
సిరికొండ మండలం కుర్దుల్పేట్ గ్రామంలో ఎమ్మెల్యే భూపతిరెడ్డి ఆదేశాలతో సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన కాంగ్రెస్ నాయకులు. అనంతరం లబ్ధిదారులు మాట్లాడుతూ.. సీఎంఆర్ఎఫ్ చెక్కుల వల్ల ప్రతి ఒక్కరికి మంచి సహాయం కలుగుతుందని అన్నారు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఎమ్మెల్యే భూపతి రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షుడు తుంపల్లి ప్రసాద్ ప్రభాకర్ రవి మురళి ఖలీల్ తదితరులు లబ్ధిదారులు పాల్గొన్నారు.

## గాయత్రీ హెూమం



నిజామాబాద్ రూరల్: సెప్టెంబర్, 25 (ప్రజా జ్యోతి)
నిజామాబాద్ రూరల్ సిరికొండ మండలం హుస్సేన్ నగర్ గ్రామంలోని శ్రీ మహా జ్ఞాన సరస్వతి దేవాలయంలో నవరాత్రులలో 4వ రోజు విశేషంగా గాయత్రి హెూమం నిర్వహించారు. ప్రధాన ఆలయ అర్చకులు తేజశ్రీ ప్రమోద్ ఆధ్వర్యంలో జరిగిన ఈ హెూమకార్యక్రమంలో గ్రామస్తులు, మహిళలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా అర్చకులు మాట్లాడుతూ గాయత్రి మాతను వేదమాతగా పూజించుకోవాలని, ఆమె ఆరాధనతో జ్ఞానం, విజ్ఞానం, మంగళం లభిస్తాయని వివరించారు. హెూమం అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదం పంపిణీ చేశారు.

## గీత కార్మికునికి ఆర్థిక సహాయం



నిజామాబాద్ రూరల్: సెప్టెంబర్, 25 (ప్రజా జ్యోతి)
సిరికొండ మండల కేంద్రానికి చెందిన గీత కార్మికుడు శ్రీనివాస్ గౌడ్ గత నెలలో తాటి చెట్టు మీద నుంచి జారి పడడంతో రెండు కాళ్లు విరగడంతో తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కుటుంబ పరిస్థితి దారుణంగా ఉందని తెలిసిన యూఏఈ కౌండిన్య కమిటీ సభ్యులు అతని కుటుంబానికి అండగా నిలిచారు. దుబాయ్‌లోని యూఏఈ కౌండిన్య కమిటీ ఆధ్వర్యంలో రూ. 85,500/- ఆర్థిక సహాయాన్ని కమిటీ వైస్ ప్రెసిడెంట్ వంశీ గౌడ్ శనివారం శ్రీనివాస్ గౌడ్ కుటుంబానికి అందజేశారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ గౌడ్ కుటుంబ సభ్యులు మాట్లాడుతూ %-% "కష్టకాలంలో మాకు తోడ్పడిన యూఏఈ కౌండిన్య కమిటీ సభ్యులకు హృదయపూర్వక ధన్యవాదాలు" అని తెలిపారు. ఈ కార్యక్రమంలో యూఏఈ కౌండిన్య కమిటీ వైస్ ప్రెసిడెంట్ వంశీ గౌడ్, మెన్సా బ్యాంక్ ఫౌండర్, సీఈవో రాచకొండ శ్రీనివాస్ గౌడ్, గడ్కోల్ మాజీ సర్పంచ్ రాచకొండ దేవా గౌడ్, ఆర్మూర్ రాజేందర్ గౌడ్, మండల గౌడ యువ సేన అధ్యక్షులు శ్రీకాంత్ గౌడ్, గౌరవ అధ్యక్షులు గణేశ్ గౌడ్, రాజేందర్ గౌడ్, రామగౌడ్, పెద్ద రాజేందర్ గౌడ్, పెంటయ్య గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



## మహిళల సంబరాలు

నిజామాబాద్ రూరల్, సెప్టెంబర్, 25 (ప్రజా జ్యోతి) డిచ్పల్లి లోని సెవెంత్ బెటాలియన్ పోలీస్ క్యాంప్‌లో పోలీస్ సిబ్బంది, వారి మహిళ కుటుంబ సభ్యులు స్థానిక దేవి ఆలయంలో ఉత్సాహభరితంగా కార్యక్రమాలు నిర్వహించారు. గురువారం కార్యక్రమంలో కుటుంబ సభ్యులు ఒకరినొకరు గాజులు వేసుకోవడం, వాయనాలు(బొట్టు పసుపు) ఇచ్చుకోవడం, కొత్త చీరల పంపిణీ, చేతులకు గోరింటాకు వేయడం వంటి సాంప్రదాయ కార్యక్రమాలను ఆచరించారు. చిన్నవారు, పెద్దవారు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని ఉత్సవ వాతావరణాన్ని మరింత హర్షభరితంగా మార్చారు. ఈ వేడుక ద్వారా పోలీస్ కుటుంబాల మధ్య స్నేహబంధం, సమైక్యత మరింత బలపడగా, గ్రామస్థులందరికీ సాంప్రదాయ ఉత్సవాల ఆనందాన్ని పంచే ప్రత్యేక అవకాశం ఏర్పడింది. కుటుంబ సభ్యులు, స్థానికులు చిన్నపిల్లలు ఉత్సాహభరితంగా పాల్గొని పండుగ వాతావరణాన్ని మరింత ప్రత్యేకంగా చేసుకున్నారు. ప్రాంతీయ అధికారులు, నాయకులు ఈ కార్యక్రమాన్ని చూసి సంతోషం వ్యక్తం చేశారు. ఈ విధమైన కార్యక్రమాలు పోలీస్ కుటుంబాల మధ్య సాన్నిహిత్యం పెంచడంతో పాటు, సమైక్యత, సాంప్రదాయాల పట్ల గౌరవ భావనను పెంపొందిస్తున్నాయని విశ్లేషకులు పేర్కొన్నారు.



## ఘనంగా సద్దుల బతుకమ్మ వేడుకలు



ఎడపల్లి సెప్టెంబర్ 25(ప్రజాజ్యోతి)
ఎడపల్లి మండలంలోని ఠాణాకలాన్, కుర్నపల్లి, జానకంపేట్ గ్రామాలలో మహిళలు, ఆడపడుచులు బతుకమ్మ సంబరాలను ఘనంగా నిర్వహించారు. మహిళలు, ఆడపడుచులు బతుకమ్మలను ఇంటి ఆవరణలో పేర్చి ప్రత్యేక పూజలు నిర్వహించి తమ మొక్కులు తీర్చుకున్నారు. అనంతరం మహిళలు బతుకమ్మలను తలపై పెట్టుకుని ఆడుతూ పాడుతూ గ్రామంలోని హనుమాన్ ఆలయ ఆవరణలో పెట్టి గౌరమ్మకు ప్రత్యేక పూజలు చేసిన అనంతరం మహిళలు, చిన్నారులు ఆడుతూ పాడారు. బతుకమ్మ అంటే మహిళలకు ఎంతో ఇష్టమైన పండగ, బతుకమ్మ పండుగ రోజున చిన్నారి బాలికలు ,మహిళలు ,వృద్ధులు రంగురంగుల పూల బతుకమ్మలను తమ వాకిట్లో పేర్చి ఆడుతూ పాడుతూ తమ ఆనందాన్ని పంచుకున్నారు. అనంతరం స్థానిక చెరువులో బతుకమ్మలను భక్తిశ్రద్ధలతో నిమజ్జనం చేశారు. ఈ కార్యక్రమంలో మహిళలు, చిన్నారి బాలికలు తదితరులు పాల్గొన్నారు.

## పేకాట స్థావరంపై దాడులు

నిజామాబాద్ రూరల్: సెప్టెంబర్, 25 (ప్రజా జ్యోతి)
పోలీస్ కమిషనర్ పి. సాయి చైతన్య ఆదేశాల మేరకు రెండు చోట్ల టాస్క్ ఫోర్స్ ఇన్చార్జి ఏసిపి నాగేంద్ర సార్ ఆధ్వర్యంలో పేకాట సవరాలపై దాడి 25,230 నగదు, 15 సెల్ ఫోన్లు స్వాధీనం 16 మందిని ఆధీనంలోకి తీసుకొని పిఎస్ లో అప్పగింత.
నిజామాబాద్ జిల్లా వర్ని పోలీస్ స్టేషన్ పరిధిలో గల మూస్రా గ్రామంలో రెండు చోట్ల పేకాట ఆడుతున్న స్థావరాలపై సిసిఎస్ ఎస్సై గోవింద్, ఎస్సై మహేష్ వీరి ఇరువురు సిబ్బందితో కలిసి పేకాట స్థావరాలపై మెరుపు దాడి చేశారు. ఒక్క టీం ఏడుగురు పేకాట రాయులు, ఏడు సెల్ ఫోన్లు, 13300 రూపాయలను స్వాధీనం చేసుకున్నారు. అనంతరం వర్ని ఎస్హెచ్ఓ కు వారిని అప్పగించారు. ఇంకొక టీం 9 మంది పేకాటరాయలు 8 సెల్ ఫోన్లు 11930 రూపాయలను స్వాధీనం చేసుకుని వర్ని ఎస్ హెచ్ ఓ కు వారిని అప్పగించడం జరిగిందని ఒక ప్రకటన ద్వారా సిపి పి సాయి చైతన్య తెలిపారు.

## పలు కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్యే భూపతిరెడ్డి



నిజామాబాద్ రూరల్: సెప్టెంబర్, 25 (ప్రజా జ్యోతి). నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి భూపతి రెడ్డి గురువారం సిరికొండ మండలంలోని సిరికొండ, మైలారం గ్రామాల్లో పలు కుటుంబాలను పరామర్శించారు. దువ్వూరు సుదర్శన్ రెడ్డి కుటుంబాన్ని, మాజీ సొసైటీ అధ్యక్షుడు మైలారం గ్రామ మొదటి మాజీ సర్పంచ్, సిరికొండ సొసైటీ మొదటి చైర్మన్ రాజ పండరి కుటుంబాన్ని కూడా పరామర్శించి వారి సమస్యలు విన్నారు. ఇటీవలే మరణించిన మైలారం గ్రామానికి చెందిన కేఎన్ గౌడ్ కుటుంబాన్ని సందర్శించి ఆప్యాయంగా పలకరించారు. కాంగ్రెస్ జిల్లా డిసిసి ప్రధాన కార్యదర్శి భాస్కర్ రెడ్డి, జిల్లా యువజన నాయకులు ఉమ్మాజీ నరేష్ , సిరికొండ మండల కాంగ్రెస్ అధ్యక్షులు బాకారం రవి, దేగం గాదరి ర్సారెడ్డి, రాజారెడ్డి, రామ్ రెడ్డి, సంతోష్ రెడ్డి, విద్య సాగర్ రెడ్డి, గ్యామ శోభన్, బాకారం సంతోష్, నర్సయ్య, బాల్ రెడ్డి,చందర్ నాయక్, రూప్ సింగ్, భాస్కర్ రెడ్డి,గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని, ఎమ్మెల్యే భూపతి రెడ్డి మంచితనాన్ని అభినందించారు.

## ఆగి ఉన్న లారీని ఢీకొన్న ట్రావెల్స్ బస్సు




నిజామాబాద్ రూరల్: సెప్టెంబర్, 25 (ప్రజా జ్యోతి)
డిచ్ పల్లి మండలంలోని సుద్దపల్లి 44 జాతీయ రహదారి పై ఆగి ఉన్న లారీని ప్రైవేటు ట్రావెల్స్ బస్సు ఢీకొంది. దీంతో బస్సులో ఉన్న ఎనిమిది మంది కి తీవ్ర గాయాలయ్యాయి. బస్సు డ్రైవర్ అజాగ్రత్తగా నడపడంతో బస్సు అదుపు తప్పి ప్రమాదానికి గురైనట్లు తెలిసింది. ఢీకొన్న బస్సు....నిర్మల్ నుంచి హైదరాబాద్ వైపు వెళ్తుంది. ఈ ఘటనలో 8మందికి గాయాలు అయినట్లు డిచ్ పల్లి ఎస్సై షరీఫ్ తెలిపారు. బస్సులో మొత్తం 27 మంది ఉన్నరని, గాయపడిన 8 మందిని 108 అంబులెన్స్ లో జిల్లా ఆసుపత్రికి తరలించిన్నట్లు ఎస్ఐ పేర్కొన్నారు.



## ఘనంగా సద్దుల బతుకమ్మ వేడుకలు

రెంజల్, సెప్టెంబర్ 25(ప్రజాజ్యోతి) : రెంజల్ మండలంలోని సాటాపూర్, బోర్గం, రెంజల్ గ్రామాలలో మహిళలు, ఆడపడుచులు బతుకమ్మ సంబరాలను ఘనంగా నిర్వహించారు. మహిళలు, ఆడపడుచులు బతుకమ్మలను ఇంటి ఆవరణలో పేర్చి ప్రత్యేక పూజలు నిర్వహించి తమ మొక్కులు తీర్చుకున్నారు. అనంతరం మహిళలు బతుకమ్మలను తలపై పెట్టుకుని ఆడుతూ పాడుతూ గ్రామంలోని హనుమాన్ ఆలయ ఆవరణలో పెట్టి గౌరమ్మకు ప్రత్యేక పూజలు చేసిన అనంతరం మహిళలు, చిన్నారులు ఆడుతూ పాడారు. బతుకమ్మ అంటే మహిళలకు ఎంతో ఇష్టమైన పండగ, బతుకమ్మ పండుగ రోజున చిన్నారి బాలికలు ,మహిళలు ,వృద్దులు రంగురంగుల పూల బతుకమ్మలను తమ వాకిట్లో పేర్చి ఆడుతూ పాడుతూ తమ ఆనందాన్ని పంచుకున్నారు. అనంతరం స్థానిక చెరువులో బతుకమ్మలను భక్తిశ్రద్ధలతో నిమజ్జనం చేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు,పెద్ద ఎత్తున మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

## మూడు నెలల నుంచి ఫీల్డ్ అసిస్టెంట్లకు జీతాలేవి?





నిజామాబాద్,( ప్రజా జ్యోతి న్యూస్) సెప్టెంబర్, 25
రాష్ట్రవ్యాప్తంగా మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో క్షేత్రస్థాయిలో పనిచేస్తున్న ఫీల్డ్ అసిస్టెంట్లకు గత మూడు నెలలుగా జీతాలు లేకపోవడంతో ఫీల్డ్ అసిస్టెంట్ల కుటుంబాలు ఆందోళన వ్యక్తం చేస్తున్నాయాని ఫీల్డ్ అసిస్టెంట్ల సీనియర్ నాయకులు, ఇందల్వాయి మండల అధ్యక్షులు జెగ్గ రాములు తెలిపారు.దీనికి తోడు బతుకమ్మ,దసరా పండుగలు రావడంతో ఫీల్డ్ అసిస్టెంట్ల కుటుంబాలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు గత రెండు సంవత్సరాలుగా నెలనెలకు జీతాలు ఇవ్వకుండా మూడు నెలలకు, నాలుగు నెలలకు, జీతాలు ఇవ్వడం పట్ల కుటుంబాలను పోషించే స్థాయి లేక పిల్లలను చదివించే భారం ఎక్కువ కావడంతో ఫీల్డ్ అసిస్టెంట్ల కుటుంబాలు రోడ్డున పడుతున్నాయి, ఫీల్డ్ అసిస్టెంట్ల కుటుంబాలు మధ్యతరగతి కుటుంబాలకు సంబంధించిన వారు ఎక్కువగా ఉండటంతో కొందరు ఉండపోటుతో మరణించడం జరుగుతుందని ఆందోళన చెందుతున్నారు.గతంలో నెలకొకసారి లేదా రెండు నెలలకోసారి వేతనాలు వస్తుండేవని ఫీల్డ్ అసిస్టెంట్లు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తమ జీతాలను చెల్లించాలని విన్నవించినప్పటికీ స్పందించిన నాథుడే కరువయ్యారని వాపోతున్నారు. పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రి సీతక్క, పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, రూరల్ డెవలప్మెంట్ కమిషనర్ గార్లను కలిసి తమ జీతాలను చెల్లించాలని పలుసార్లు విన్నవించినప్పటికీ ఫలితం లేకపోవడంతో తమ కుటుంబ సభ్యులతో పండగలను ఎలా జరుపుకోవాలని వాపోతున్నారు. ఫీల్డ్ అసిస్టెంట్లకు తక్షణమే మూడు నెలల వేతనాలు రెండు రోజులలో చెల్లించే విధంగా రాష్ట్ర ప్రభుత్వం పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క స్పందించి సకాలంలో జీతాలు అందించేలా చూడాలని వారు కోరుతున్నారు. లేనిపక్షంలో ఫీల్డ్ అసిస్టెంట్ల కుటుంబాలు రోడ్డుపాలు కావలసిన పరిస్థితులు మెండుగా ఉన్నాయని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.



## దీన్ దయాళ్ ఉపాధ్యాయకు ఘననివాళి

ఇందల్వాయి,( ప్రజా జ్యోతి న్యూస్) సెప్టెంబర్, 25
ఇందల్వాయి మండల కేంద్రంలోని నల్లవెల్లి గ్రామంలో గురువారం
బీజేపీ గ్రామా శాఖ ఆధ్వర్యంలో బీజేపీ వ్యవస్థాపకులు పండిత్ దినదయాళ్ ఉపాధ్యాయ జన్మదినం సందర్భంగా కేక్ కట్ చేసి ఘనంగా జన్మదిన వేడుకలు జరిపారు.అనంతరం మండల ప్రధాన కార్యదర్శి కన్నే చిన్నా. (రాజేందర్) కిషన్ మోర్చా మండల అధ్యక్షులు ఎన్ శ్రీనివాస్ రెడ్డి,సీనియర్ నాయకులు పూదరి మనోహర్.మిద్దె శ్రీకాంత్.గౌతమ్. శ్రవణ్.బూత్ అధ్యక్షులు రమేష్ రెడ్డి.ఎడ్ల దిలీప్ ఆధ్వర్యంలో మొక్కలు నాటారు. అనంతరం బిజెపి శ్రేణులు మాట్లాడుతూ దిన దయాల్ ఉపాధ్యాయ భారతీయ జనతా పార్టీ కోసం ఎంత కృషి చేశారని గుర్తు చేశారు. దినా దయాల్ చిన్ననాటి నుండి ఎంతో శ్రమపడి ఎన్నో ఒడి దొడుకులు ఎదుర్కొని సముచిత స్థానానికి ఎదిగిన వ్యక్తని వారు కొనియాడారు.దినదాయల్ అడుగుజాడల్లో యువకులందరూ ఆదర్శంగా తీసుకొని నడుచుకోవాలని ఈ సందర్భంగా కోరారు.